# S-20

## సర్వశిక్షా అభియాన్ – ఆంధ్రప్రదేశ్

# సంగ్రహణాత్మక మదింపు - I - 2017 - 2018

## పరిసరాల విజ్ఞానం

(తెలుగు మీడియం)

తరగతి : 5) (గరిష్ట మార్కులు : 50) (సమయం : 2-30 గం॥

| విద్యా ప్రమాణాలు | I విషయావగాహన | II ప్రశ్నించడం పరికల్పనలు చేయడం | III ప్రయోగాలు క్షేత్ర పరిశీలనలు | IV సమాచార నైపుణ్యాలు | V బొమ్మలు గీయడం పటనైపుణ్యం | VI ప్రశంస విలువలు జీవవైవిధ్యం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 5 | 6 | 7 | 8 | 9 | 10 | |
| కేటాయించిన మార్కులు | 20 | 5 | 5 | 10 | 5 | 5 | 50 |
| సాధించిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

విద్యార్థి పేరు .................................................................. క్రమ సంఖ్య ..............................

I) విషయావగాహన : (20 మార్కులు)

1. ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం వ్రాయండి. 5

అ) జంతువులపైన మనం ఏయే అవసరాల కోసం ఆధారపడుతున్నాము?

(లేదా)

ఆ) తక్కువ నీటితో పండించే పంటలకు ఉదాహరణలు వ్రాయండి.

2. క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

అ) మన జీవనోపాధికి తోడ్పడే జంతువులను నాల్గింటిని రాయండి. 2

ఆ) దంతాల రకాలు ఎన్ని? అవి ఏవి? 3

[ Turn Over...

3. క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 5 x 1 = 5

అ) మొక్కలు పెరగడానికి ఏయే పరిస్థితులు అవసరం?

ఆ) ఒకేచోట, ఒకే కాలంలో ఒకటి కంటే ఎక్కువ పంటలు పండించడాన్ని ఏ పంటలు అంటారు?

ఇ) "మైక్రోగ్రామా" రైతులకు ఏ విధంగా మేలు చేస్తుంది?

ఈ) ఏయే ఆహార పదార్థాలు శారీరక, మానసిక ఎదుగుదలకు సహాయపడతాయి?

ఉ) జ్ఞానేంద్రియాలు అని వేటిని అంటారు?

4. క్రింది వాటిని జతపరచండి. 5 x ½ = 2½

| ఆహార పదార్థాలు | వాటి ఉపయోగం |
|---|---|
| 1) గోధుమలు | అ) విటమిన్లు |
| 2) చేపలు | ఆ) ఎముకుల పెరుగుదల |
| 3) పండ్లు | ఇ) కార్బోహైడ్రేట్స్ |
| 4) కూల్‌డ్రింక్స్ | ఈ) ప్రోటీన్స్ |
| 5) పాలు | ఇ) హానికరం |

5. క్రింది ఖాళీలను పూరించండి. 5 x ½ = 2½

అ) పశ్చిమ గోదావరి జిల్లాలో పండే ముఖ్య పంట ________________

ఆ) మన దేశంలో ప్రస్తుతం ________________ శాతం అడవులు ఉన్నాయి.

ఇ) భూ ఉపరితలం వేడెక్కుట వలన ________________ పొర దెబ్బతింటుంది.

ఈ) కంటి వైద్యం చేసే డాక్టరును ________________ అంటారు.

ఉ) శరీరానికి ఎండ తగలడం వల్ల ________________ విటమిన్ లభిస్తుంది.

[ Contd...3

II) ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం : (5 మార్కులు)

6. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. 5

అ) రాము అను విద్యార్థికి కంటి డాక్టర్‌గారు కంటిచూపు తగ్గింది అని చెప్పారు. దానికి కారణాలు ఏమై ఉండవచ్చు?

(లేదా)

ఆ) మీ ఊరిలో పండించే ఏదైనా ఒక పంట గురించి తెలుసుకోవడానికి రైతు దగ్గరకు వెళ్ళి ఏయే ప్రశ్నలు అడుగుతావు?

III) ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు : (5 మార్కులు)

7. క్రింది వానిలో ఏదైనా ఒక ప్రశ్నకు సమాధానం రాయండి. 5

అ) గుండె ఎప్పుడెప్పుడు వేగంగా కొట్టుకొంటుందో పరిశీలించి రాయండి?

(లేదా)

ఆ) మీరు బజారులో పండ్లను కొన్నప్పుడు, ఆ పండ్లను ఒక గిన్నె (బౌల్) నీటిలో కడిగిన తర్వాత ఆ నీటిని పరిశీలించి మీ పరిశీలనాంశాలు రాయండి.

IV) సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్ట్ పనులు : (10 మార్కులు)

8. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2 x 5 = 10

అ) మీ పరిసరాలలోని ఏయే జంతువులు - ఏయే అవసరాలకు ఉపయోగపడతాయో పట్టికలో రాయండి.

| క్రమ సంఖ్య | జంతువు పేరు | ఉపయోగం |
|---|---|---|
| | | |

(లేదా)

[ Turn Over...

ఆ) మీ స్నేహితుని ఇంటి ఆవరణలో ఏయే రకాల మొక్కలు ఉన్నాయో చూసి పట్టికలో నమోదు చేయండి.

| పూల మొక్కలు | పండ్ల మొక్కలు | అలంకరణ మొక్కలు |
|---|---|---|
| | | |

V) బొమ్మలు గీయడం - పట నైపుణ్యాలు : (5 మార్కులు)

9. క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అ) కంటి బొమ్మను గీచి, రంగులు వేయండి. 2

ఆ) ఆంధ్రప్రదేశ్ పటంలో గోధుమ, మిర్చి పంటలను పండించే జిల్లాలను గుర్తించండి. 3

VI) ప్రశంస - విలువలు - జీవవైవిధ్యం : (5 మార్కులు)

10. క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అ) మొక్కలు మనకు ఆహారం, నివాసం, దుస్తులు ఇస్తున్నాయి కదా! మరి మనం మొక్కల పట్ల ఏ విధంగా ఉండాలి? 3

ఆ) జంతువుల పట్ల ప్రేమ, కరుణ, దయ కలిగివుండాలని తెలిపేలా రెండు నినాదాలు రాయండి. 2